తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ గురువారం 20 - 08 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 6



# మోత్కూర్ అభివృద్ధికి కృషి

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందల సామేల్

## మోత్కూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా చూస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో చెరువు కట్ట వద్ద రూ.కోటి నిధులతో నిర్మించనున్న కల్వర్టు, మినీ స్టేడియంలో రూ.32 లక్షలతో ప్రహరీ గోడ, రూ.17 లక్షలతో నిర్మించనున్న భవన నిర్మాణ పనులకు, మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించే మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు మహిళల సంక్షేమం, యువతకు క్రీడా సదుపాయాలు, పట్టణ అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మోత్కూరును సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, మోత్కూర్‌లో తన హయాంలో ప్రధాన రహదారి, అంగడి బజార్ రహదారిని నిర్మించామని, చెరువుకట్టకు సైతం రూ.36 లక్షలతో మరమ్మతులు చేపట్టామన్నారు. పెద్ద చెరువులో డ్రైనేజీ నీరు కలుస్తుండటంతో నీటిని శుద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. బృందావన్ కాల్వ మరమ్మతుల కోసం రూ.1.80 కోట్ల నిధులు మంజూరు చేయించామని, ఆ పనులను త్వరలో చేపడతామని తెలిపారు. మోత్కూర్‌లో కోర్టు ఏర్పాటు కోసం న్యాయ సలహాదారుని కలిశానని, త్వరలోనే కోర్టు మంజూరు అవుతుందన్నారు. మోత్కూర్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు, మోత్కూర్-గుండాల బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. దత్తప్ప గూడెం గ్రామంలో వ్యవసాయ బావులకు వెళ్లే మార్గంలో ఓటాగు పై అసంపూర్తిగా ఉన్న కల్వర్టును ఆయన పరిశీలించి దాని పూర్తి చేయించేందుకు ఇరిగేషన్ సిఈతో ఫోన్లో మాట్లాడారు. సోమవారం సీఈ, ఎస్ఈ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని, రూ.50 లక్షలతో బ్రిడ్జి ఏర్పాటు చేయించి రైతుల కష్టాలు తీరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహా రెడ్డి, కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు రాచకొండ బాలరాజు, గుండగోని రామ చంద్రు, మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, నాయకులు బద్దం నాగార్జునరెడ్డి, మందుల సురేష్, ఎడ్ల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జి.నర్సయ్య, ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజినీర్ రాంబాబు, సూపరింటెండెంట్ సురేంద్ర కుమార్, డీఈఈ సరితారాణి, పీఆర్ డీఈ మంగూలాల్ నాయక్, ఇరిగేషన్ ఏఈ విక్రమ్, దత్తప్పగూడెం సర్పంచ్ గుండు యాదగిరిగౌడ్, మాజీ ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
గురువారం
20 - 08 - 2026



# ఆర్‌బీఐ గుర్తింపు పొందిన బ్యాంకుల్లోనే ప్రజలు పొదుపు చేసుకోవాలి

## ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్

- ప్రైవేట్ వ్యక్తులను నమ్మి మోసపోవద్దు
- స్వయం సహాయక రుణాలను ఉపాధి వనరులుగా మార్చుకోవాలి
- మోత్కూరు మండలం అనాజిపురంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన




**ప్రజావారధి/మోత్కూరు**

ఆర్బిఐ గుర్తింపు పొందిన బ్యాంకుల్లోనే ప్రజలు తమ డబ్బును పొదుపు చేసుకోవాలని, ప్రైవేట్ వ్యక్తులను నమ్మి మోసపోవద్దని ఎస్బిఐ మోత్కూర్ బ్రాంచ్ మేనేజర్ కిరణ్ కుమార్ కోరారు. మోత్కూరు మండలం అనాజిపురం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ అప్డేట్ చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలి అంటే ముందుగ వస్తున్న ఆదాయం నుండి పొదుపు చేసుకోవటం అలవాటు చేసుకోవాలన్నారు. ఆ పొదుపు ఆర్బిఐ గుర్తింపు పొందిన సంస్థలలో మాత్రమే చేసుకోవాలని, ప్రవేట్ వ్యక్తులను, సంస్థలను నమ్మి మోసపోవద్దన్నారు. వృథా ఖర్చులు చేయకుండా తమ కుటుంబ అవసరాల కోసం మాత్రమే డబ్బులు ఖర్చు చేయాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల నుండి తీసుకునే రుణాలు ఉపాధి ఆదాయ వనరులు పెంచుకునే విధంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఎస్ఎస్టి కౌన్సిలర్ జి.యుగంధర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా లేకుంటే జరిగే నష్టాలపై, ఖాతా ఉంటే కలిగే ప్రయోజనాలు, రుణాలు, సాధారణ భద్రత పథకాలను వివరించారు. 18 ఏళ్లు ఉన్న ప్రతి ఒక్కరూ భద్రత పథకాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీసు వెంకటయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ నెంబర్లు వెంకట్ రెడ్డి ఎలంధర్, పద్మ, కౌన్సిలర్ మహేష్, బ్యాంకు సిబ్బంది రవి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక






# మోత్కూరులో ఘనంగా ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం

ప్రజావారధి/మోత్కూరు

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బుధవారం మోత్కూర్ లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు కోమటి జనార్దన్ జెండా ఎగరవేశారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక శారద క్లినిక్ లో రోగులకు పండ్లు పంపిణీ చేసి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అమరావది వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఎండి.అస్లామ్, కోశాధికారి ఎండి. సాజిత్, సహాయ కార్యదర్శి గుండు మహేష్, భరోసా మండల అధ్యక్షుడు ఉప్పల రాజశేఖర్, జిల్లా సభ్యులు పెండం మహేష్ , పులకరం వేణు, మాజీ అధ్యక్షుడు గుండు శ్రీను, చీమల వీరస్వామి, సీనియర్ ఫోటోగ్రాఫర్ చేపూరి అనిల్, గోడిశాల రమేష్, ఎండి.జిక్కి, ఎండి.జలాల్, పందుల ప్రవీణ్, ఎడ్ల ప్రవీణ్, కూరెళ్ళ విష్ణు, కూరెళ్ళ రాజశేఖర్, పెద్ది సాయి, బూడిద మహేష్, తండ్రల మహేష్, జటంగి ప్రవీణ్, భాస్కర్, నజీర్, కోమ్ము సైదులు, పురుగుల గణేష్, పాలడుగు ప్రవీణ్, కూరెళ్ళ రమేష్, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
20 - 08 - 2026

# అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి పింఛన్ మంజూరు చేయాలి

ప్రజావారధి/మోత్కూరు

50 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికునికి షరతులు లేకుండా పింఛన్ మంజూరు చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మోత్కూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ చేనేత రంగంపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, వృత్తి పరమైన ఇబ్బందుల కారణంగా అనేక మంది చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం



చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు

టున్నారన్నారు. అర్హులైన చేనేత కార్మికులకు సామాజిక భద్రత కల్పించేం దుకు ప్రభుత్వం చేయూత పథకం ద్వారా పింఛన్ మంజూరు కోసం దరఖాస్తులు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి ఎలాంటి షరతులు లేకుండా చేయూత పథకం ద్వారా పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.

# శాలిగౌరారంలో ఫోటోగ్రఫీ దినోత్సవం



ప్రజావారధి/శాలిగౌరారం

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శాలిగౌరారం మండల ఫోటోగ్రఫీ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలిగౌరారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఫోటోగ్రఫీ సమాజానికి చేసే సేవలపై, ఆధునిక సాంకేతికతపై చర్చించారు. జ్ఞాపకాలను నిలిపే కళ ఫోటోగ్రఫీ అని పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపి, ఐకమత్యంగా పని చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్ల సంఘం కోశాధికారి బట్ట లక్ష్మినారాయణ, గౌరవ సలహాదారులు శీలం వెంకన్న, నిమ్మల యాదగిరి, రాపాక రాజు, మద్రి వెంకట్, చెరుకు శంకర్, చంటి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
20 - 08 - 2026

# హైస్కూల్ స్టూడెంట్స్‌కు సీవీన్ ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలు



ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం జడ్పి స్కూల్ లో మంగళవారం సీవీన్ పబ్లిక్ రిలేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు “ప్రతిభా పురస్కారాల” కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాలిగౌరారం సర్పంచ్ గుజిలాల్ శేఖర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్ఎస్సి 2025-26 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను క్యాష్ అవార్డులతో సత్కరించారు. వాడపల్లి దివ్యకు వేలు , కొప్పుల వర్షితకు 3వేలు, మొలుగురి శ్రీలకు 2వేల నగదు బహుమతులు అందజేశారు. సీవీన్ ఫౌండేషన్ చైర్మన్ రమాదేవి తరపున చామల వెంకట రమణారెడ్డి అవార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోట మల్లయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య,సైదులు, ఫజల్ పాషా, లింగయ్య,సహదేవులు, సుధాకర్,వెంకటయ్య, శోభారాణి, విద్యార్థుల తల్లీ దండ్రులు వాడపల్లి శివరాజు,కొప్పుల సుధాకర్, మొలుగురి నర్సింహా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు పర్మినెంట్ చేయాలని ధర్నా



ప్రజావారధి/శాలిగౌరారం

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం శాలిగౌరారం మండల పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని శాలిగౌరారం ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం శాలిగౌరారం ఎంపీడీఓ జాల రజితకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీడీఓ రజితను కోరారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మరణించిన వారి కుటుంబాలకు తక్షణ సాయంగా రూ. 30 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గుండ్లపల్లి వెంకన్న, నాయకులు నక్కల జ్యోతిబసు, గ్రామ పంచాయితీల సంఘం మండల అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు బోడ నర్సింహా, కార్యదర్శి జేరిపోతుల ఉపేందర్, కోశాధికారి వంగూరి మల్సూర్, సహాయ కార్యదర్శి పోయిలపాక యట్టయ్య, నిమ్మల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
20 - 08 - 2026

# ఎమ్మెల్యే ప్రోగ్రాంకు మున్సిపల్ కౌన్సిలర్లు డుమ్మా

## 9 మందికి ఏడుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరం

**ప్రజావారధి/మోత్కూరు**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బుధవారం మోత్కూరు మున్సిపాలిటీలో పలు డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో పాల్గొనగా కాంగ్రెస్ కౌన్సిలర్లు హాజరుకాకుండా డుమ్మా కొట్టారు. 9 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లకుగాను ఏడుగురు కౌన్సిలర్లు హాజరుకాకుండా కాకుండా దూరంగా ఉన్నారు. ఎమ్మెల్యే సామేల్, మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్యతో విభేదాలు ఉన్నప్పటికి ఆడపాదడపా కార్యక్రమాల్లో పాల్గొంటున్నప్పటికీ ప్రస్తుతం పూర్తిగా బహిష్కరించడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే, ఎంపీ వర్గాలుగా ఉన్న కౌన్సిలర్లు ఎమ్మెల్యే వర్గం నుంచి చైర్మన్‌తో పాటు 8వ వార్డు కౌన్సిలర్ మాత్రమే వచ్చారు. నిన్నటి వరకు ఎమ్మెల్యే వర్గంగా ఉన్న 7వ వార్డు కౌన్సిలర్ గనగాని శైలజనర్సింహ కూడా రాకపోవడంతో ఆమె కూడా ఎంపీ వర్గం కౌన్సిలర్లతో కలిసిందన్న చర్చ జరుగుతోంది. పాలకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఎమ్మెల్యే, చైర్మన్‌తో భేదాభిప్రాయాలతో విభేదాలు కొనసాగు తుండటం, బీఆర్ఎస్ కౌన్సిలర్లతో చేతులు కలిపి కాంగ్రెస్ కౌన్సిలర్లు తనకు సహకరించడం లేదని చైర్మన్ స్వప్నసోమనర్సయ్య కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్‌కు ఫిర్యాదు చేయడంతో విభేదాలకు మరింత ఆజ్యం పోసినట్టయ్యింది. కారణాలేవైనప్పటికీ కాంగ్రెస్ కౌన్సిలర్లు హాజరుకాకపోవడంపై ఎమ్మెల్యే కూడా నాయకులను ఆరా తీసినట్టు తెలిసింది.